క్లుప్తంగా

శతాధిక వృద్ధురాలు మృతి


పిచ్చమ్మ (ఫైల్)

మిర్యాలగూడ : వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పెదవంగు పిచ్చమ్మ (109) అనే శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. ఆస్పత్రి సేవలు అందుబాటులో లేని రోజుల్లో గర్భిణులకు పురుడుపోసి మంత్రసాని పిచ్చమ్మగా పేరుగాంచింది. కొన్నేండ్లుగా మంత్రసానిగా సేవలందించిన పిచ్చమ్మ గ్రామంల సుపరిచితురాలు ఆమె మృతి పట్ల ఎంపీపీ పుట్టల సునీత, గ్రామ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మాజీ సర్పంచ్ జడ రాములుయాదవ్, నాయకులు పందిరి శ్రీనివాస్, లత, సందీప్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా సతీశ్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : సమాచార హక్కు వికాస సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సతీశ్‌ను నియమిస్తూ ఆదివారం నల్లగొండలోని ఆర్‌టీఐ కార్యాలయంలో అతడికి బైరు సైదులు గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యరమాద కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పేర్కొన్నారు. తన నియమకానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరిని కలుపుకొనిపోయి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో బడుగు, బలహీనవర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అధిక నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళిత బంధు పథకంలాగానే అన్ని కులాల్లోని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. జనాభాలో 50శాతానికిపైగా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిద్ధు, అబ్దుల్లా, అజయ్, శివ, చందు, పవన్, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి : మండలంలోని ఉమ్మడి చింత కుంట్ల పరిధిలోని డీఎం కుంట నూతన బీఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీని మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బచ్చనబోయిన యాదయ్య, అధ్యక్షుడిగా గ్యార యాదయ్య, ఉపాధ్యక్షునిగా కోరె ప్రభాకర్, కఉర్యదర్శిగా అందుగుల నాగరాజు, కోశాధికారిగా అందుగుల పెద ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా గ్యార వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా పేర్ల సురేష్, కో కన్వీనర్‌గా అందుగుల వెంకటయ్యతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

భాషా పండితుల డిమాండ్లు నెరవేర్చాలి

దేవరకొండ : భాషా పండితుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని పండిత జేఏసీ జిల్లా నాయకులు లింగంపల్లి మధు కోరారు. ఆదివారం పండిత జేఏసీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సునీల్, మోహన్, ఖయ్యూం, గణేశ్, సత్యనారాయణ, ఉమా బాయి, విజయ, రాధిక, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ పాలొమోను సేవలు మరువలేనివి

కొండమల్లేపల్లి : క్రైస్తవ సమాజానికి పాస్టర్ పాలొమోను అందించిన సేవలు మరువలేనివని షిలోహు మినిస్ట్రీస్ నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం రాత్రి మృతి చెందిన సాలొమోను అంత్యక్రియలను ఆదివారం కొండమల్లేపల్లి సిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఎడ్వర్డ్, సుశీల, పాస్టర్లు సామెలు, రంజిత్, దేవకుమార్, పరమేశ్, శాంసన్ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, పంది రుద్రమ్మశ్రీను, యేకుల సురేష్, చిత్తం యోసేపు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గురువుకు ఎలక్ట్రికల్ సైకిల్ బహూకరణ


సైకిల్ బహూకరిస్తున్న చంద్రమౌళి

చింతపల్లి : తనకు విద్యా బుద్ధులు నేర్పిన గురువు మండల పాల్వాయి ముత్యాలుకు ఆదివారం ఎలక్ట్రికల్ సైకిల్‌ను మండల కేంద్రంలో మంచికంటి చంద్రమౌళి బహూకరించాడు. గురువులను ఎవరూ విస్మరించొద్దని వారిని గౌరవించుకోవాలని సూచించారు.

వైభవంగా తిరుమలనాథుడి కల్యాణం


తాళిబొట్టు చూపుతున్న పురోహితులు


కల్యాణానికి హాజరైన దంపతులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కోనేరుపురం శివారులోని అలివేలు మంగమ్మ సమేత శ్రీతిరుమలనాథుడి కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయాల ప్రకారం కొండపైన గణపతి పూజ, హోమం, స్వామి అమ్మవార్లకు అభిషేకాల అనంతరం ప్రత్యేక పల్లకిలో 400 అడుగుల ఎత్తులో గల ప్రధాన ఆలయం నుంచి పల్లకిలో స్వామి, అమ్మవార్లను కొండ కింద గల కల్యాణ మంటపానికి డప్పువాయిద్యాలతో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పురోహితులు సాంప్రదాయాల ప్రకారం వేదమంత్రోచ్ఛరణలతో స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ముత్యాల తలంబ్రాలు, పుస్తె మెట్టెలను ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి దంపతులు సమర్పించారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జెడ్పీటీసీ ఆంగోతు సూర్యభాషానాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్, పాండురంగారెడ్డి, సర్పంచ్‌లు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నడ్డి లింగయ్య, రాంసింగ్, కోట్యా, నాగెళ్ల కృష్ణారెడ్డి, బాబురావునాయక్, పుట్టూరు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు


దేవాలయం ముందు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పెద్దవూర : మండలంలోని పాల్తీతండాలో నిర్మించిన గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే శ్రీమేర భవాని, తుల్జాభవాని, సేవాలాల్ గణపతి సింహ వాహన సహిత ధ్వజస్తంభ దివ్య దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను తండావాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి గిరిజన సంప్రదాయం ప్రకారం దేవాలయం ముందు తండా పెద్దల సమక్షంలో ఆలయ పూజారి పాల్తీ రాము భోగ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం తండాలోని ప్రతి ఇంటి నుంచి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారికి మహిళలు బోనాలను తీసుకెళ్లి మొక్కులను సమర్పించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథులు, వేద పండితులకు ఆలయ ధర్మకర్త, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పాల్తీ చంద్యానాయక్ కుటుంబ సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్తీ శ్రీధర్‌నాయక్, డాక్టర్ పాల్తీ శ్రీకాంత్‌నాయక్, రవీందర్, హేమానాయక్, శంకర్‌నాయక్, రాము, శ్రీనునాయక్, లాలూనాయక్, తాజ్యానాయక్, నాగేందర్, బాబురావు, రాంబాబు, కోటేష్, వీరాసింగ్, శివ, స్వామి, సక్రు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి మండల అభివృద్ధికి కృషి


పాములపాడులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండల సమగ్రాభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాములపాడు, కుక్కడం, చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాలకు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రూ.80లక్షలు మంజూరు కాగా సీసీ రోడ్డు నిర్మాణ పనలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్య, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచ్‌లు యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, మహ్మద్ అఫ్జల్, అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు కొలింగరెడ్డి, కనకారెడ్డి, వెంకటాచారి, మట్టారెడ్డి, ఆగా మహెబలి, నాయకులు సైదులు, శ్రీనివాస్, సత్యనారాయణ, సలీం తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందేలు


ఎద్దుల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందేలు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని కోనేటిపురంలో తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పందేలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జెడ్పీటీసీ ఆంగోతు సూర్యభాషానాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త పాండురంగారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్, దేవాలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, కొత్తపల్లి పీఏసీఎస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, కోటియానాయక్, రాంసింగ్, బాబురావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : డిండి మండలం ప్రతాప్‌నగర్‌కు చెందిన పలువురు ఆదివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బిఆర్‌ఎస్ పార్టిలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, హర్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేశ్, రాములు, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి


సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న తిప్పన విజయసింహారెడ్డి

మిర్యాలగూడ : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం భాగ్యగోపసముద్రం తండా గ్రామంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళహన్మంతరెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుకొండలు, స్థానిక సర్పంచ్ ధనావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ ధనావత్ వెంకటేశ్వర్లు, నాయకులు లావూడి శ్రీహరి, చిన్యానాయక్, అజ్మీరాబాబునాయక్, కుర్ర శ్రీను, ధనావత్ సాలి, బిక్కి, అజ్మీరా సైదానాయక్, రామునాయక్, ఏఈ ఆదినారాయణ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం


అల్పాహారం అందజేస్తున్న నలమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు ఆస్పత్రి సిబ్బందికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వంద రోజుల పాటు ఉచితంగా ఆల్పాహారం అందించడం అభినందనీయమని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్దార్థ అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చేపట్టిన రోగులకు ఆల్పాహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దైద సోము సుందర్, పట్టణ కార్మిక విభాగం అధ్యక్షుడు ఐలా వెంకన్న, బావండ్ల పాండు, లయన్ మాశెట్టి శ్రీనివాస్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దైద వెంకటేశ్వర్లు, నర్సింహ, కోళ్ల వెంకన్న, చిమట శ్రీను, కోల సైదులు, నాయుడు తదితరులున్నారు.

బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన


హాలియా : భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వివిధ సంఘాల నాయకులు


వాడపల్లిలో శంకుస్థాపన చేస్తున్న నల్లమోతు సిద్ధార్థ

హాలియా : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపాలిటీలోని 6వ వార్డులో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపాన నూతనంగా నిర్మించనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా వివిధ కుల సంఘాల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు నాయకులు కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు. దళిత సంఘం నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, వివిధ కుల సంఘాల నాయకులు అనుముల ఏడుకొండల్, పెద్ద సైదులు, సోమశేఖర్, వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, గౌనీ సుధారాణి రాజా రమేష్ యాదవ్, నారాయణగౌడ్, సైదులు, శ్రీను, అంతయ్య, మద్దిమడుగు కిశోర్, యనమల సత్యం, బూడిద విజయ్, కొండేటి శ్రీను, నాగార్జున, వెంకటేశ్వర్లు, సైదులురావు గౌతమ్, లింగయ్య, బొజ్జ చిన్న, వెంకటేశం, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రవిశంకర్, సురేందర్, ప్రభాకర్, సురభి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన

మిర్యాలగూడ : దామరచర్ల మండలం వాడపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా నిర్వహించిన భూమి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎండీ యూసుఫ్, కొండూటి సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లిలో...

మండలం గజాలపురంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ఆదివారం జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవిలు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ కలలు కన్న ఆశయ సాధన కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మాజీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు పున్నమ్మ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, నాయకులు జోసఫ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



మిర్యాలగూడ : మాట్లాడుతున్న ఆనంద్

దేవరకొండ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందునాయక్ కోరారు. ఆదివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛందంగా బావోజీ బోగ్ బండార్ కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో నిధులు వారికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు అర్జున్ నాయక్, శరత్‌నాయక్, నరేందర్, రాజునాయక్, అనీల్, మహేశ్, శంకర్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బంజారా మహిళ ఎన్‌జీఓ ఫౌండర్, గ్లోబల్ బంజారా సభ్యులు డాక్టర్ ఆనంద్, ఈసీ గోటపాల్, సుజాతలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదిమందికి సహాయపడడం, మంచిని ఆచరించడం వంటి గొప్ప ప్రవచనాలను ప్రబోధించిన సేవాలాల్ మహారాజ్ కుల,మతాలకు అతీతంగా, అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

రద్దీని బట్టి అదనపు బస్సులు నడుపుతాం

మిర్యాలగూడ టౌన్ : సూర్యాపేట జిల్లా లింగమంతుల జాతరకు డిపో నుంచి ప్రయాణికుల రద్దీని బట్టి అదనపు బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ తెలిపారు. ఆదివారం స్థానిక ఛాంబర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ వరకు మిర్యాలగూడ డిపో నుంచి వయా అన్నారం మీదుగా పెద్దగట్టు జాతరకు మూడు బస్సులు, మిర్యాలగూడ నుంచి నేరేడుచర్ల మీదుగా మూడు బస్సులు, మిర్యాలగూడ నుంచి భీమారం మీదుగా సూర్యాపేటకు రెండు బస్సుల చొప్పున మొత్తం 8 బస్సులను నడిపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా వీటితో పాటు భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సులను నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో గిరిజన తెగల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన సంఘం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందని ఆదివాసీ ఆదికార్ మంచ్ కేంద్ర కమిటీ సభ్యులు ధీరావత్ రవినాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో నిర్వహించిన గిరిజన సంఘం నూతన శాఖ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడలో మార్చి 1, 2, 3వ తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూఢావత్ రవినాయక్, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె అయ్యూబ్, దేశిరాంనాయక్, సాంబనాయక్, ధనావత్ బాబునాయక్, ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి జగన్‌నాయక్, ఆంబోతు గని, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు కిరణ్‌కు నంది పురస్కారం

మిర్యాలగూడ : వరంగల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక నిర్వహించిన పురస్కార కార్యక్రమంలో వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన జానపద కళాకారుడు అంకెపాక కిరణ్‌కు నంది పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన గళంతో ప్రజలను చైతన్య పరిచితాను కూడా ఉద్యమంలో భాగమైనందుకుగాను గుర్తించి జిల్లా నుంచి తనకు ఈ పురస్కారాన్ని అందచేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది కళాకారులు త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి ప్రజలను చైతన్యపర్చాన్నారు. వారందరిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పురస్కారం మలంలోని పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

సీఐటీయూ పోరాట ఫలితమే వేతనాల పెంపు


సమావేశంలో మాట్లాడుతున్న రొండి శ్రీనివాస్

మిర్యాలగూడ : సీఐటీయూ పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం వేతనాలను పెంచిందని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.2వేలు అదనంగా అందించేందుకు ప్రభుత్వం అంగీకరించగా మొత్తం రూ.3వేలు అందనున్నాయన్నారు. మధ్యాహ్న కార్మికులకు రూ.3వేలు సరిపోవని కనీసం రూ.15వేల వేతనం అందించి వారికి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పరుశురాములు, కార్మికులు రేణుక, ఎల్లమ్మ, నీలమ్మ, లక్ష్మీ, మార్తమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల హర్షం

మిర్యాలగూడ : మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం వేతనాన్ని పెంచడాన్ని హర్షిస్తూ సీఐటీయూ నాయకులు ఆదివారం మాడ్గులపల్లి మండలంలోని వాడపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ గతంలో రూ.1000 ఉన్న వేతనాన్ని సీఐటీయూ పోరాట ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం అదనంగా రూ.2వేలు పెంచిందన్నారు. ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతనాన్ని రూ.16వేలకు పెంచి వారికి న్యాయం చేయాలన్నారు. అ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలు అందించని బ్యాంకులు

మిర్యాలగూడ : రైతులకు రబీ సీజన్‌లో పంటలు సేద్యం చేసుకోవడానికి పంట రుణాలకు బ్యాంకుల చుట్టు తిరిగినా బ్యాంక్ అధికారులు రుణాలు అందించడం లేదని వేములపల్లి సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. వరి నాట్లు వేసి రెండు నెలలు దాటినా బ్యాంక్ అధికారులు తిప్పించుకుంటున్నారే తప్ప రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బ్యాంక్ అధికారులు అలసత్వాన్ని వీడి రైతులకు వెంటనే పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గ్రామ స్థాయినుంచి బలోపేతం చేయాలి


మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనత పార్టీ (బీజేపీ)ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, ప్రముఖ సినీ నటి కవిత, ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపురంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పులి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ పార్టీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, రాష్ట్రనేత సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండేటి సరిత, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి, ధనావత్ రాజశేఖర్, రవికుమార్, వెంకన్న, శ్రీను, నగేష్ పాల్గొన్నారు.

న్యాక్ గుర్తింపులో విద్యార్థులు భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో ఆర్డినేటర్ కోటయ్య

మిర్యాలగూడ టౌన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి వచ్చే న్యాక్ మెయిల్స్‌లకు స్పందించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నింగ్ సపోర్టు సెంటర్ కోఆర్డినేటర్ కోటయ్య అన్నారు. ఆదివారం స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్ సపోర్ట్ సెంటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్లో ప్రస్తుతం చదువుతున్న ఫస్ట్ ఇయర్, సెంకండియర్, థార్డ్ ఇయర్ విద్యార్థిని, విద్యార్థులకు న్యాక్ నుంచి మెయిల్స్‌లు వస్తాయని, న్యాక్ నుంచి మీకు వచ్చే మెయిల్స్‌లో యూనివర్సిటీకి సంబంధించిన ప్రశ్నావళి పొందుపరచారని, వాటిని సమాధానం నింపి సబ్మిట్ చేయాలని సూచించారు. న్యాక్ నుంచి మూడు దశలుగా వస్తాయని, రెండో మెయిల్‌లో వచ్చిన వాటిని పరిశీలించి కాలపరిమితి ముగియక ముందే రిపోర్టు చేయాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే సెల్ నంబరు 7382929640ను సంప్రదించవచ్చన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


త్రిపురారంలో మాట్లాడుతున్న కంకణాల నివేదిత

త్రిపురారం : ప్రధాని మోదీ పాలనలో కేంద్రం ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సాగర్ నియోజకవర్గ బీజేపీ నాయకురాలు కంకణాల నివేదిత రెడ్డి, కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నలగొండ పార్లమెంట్ ఐటీ మరియు సోషల్ మీడియా కన్వీనర్ కటకం మల్లికార్జున్, పానుగోటి హరీశ్, మేదరి సైదులు, సమర్థపు నరసింహ, కిలారి సైదులు, సింగం జ్యోతి, చెదురుపల్లి శ్రీనివాస్, సోల్లెటి నవ్య, మెరుగు మహేష్, గండికోట గోపి, గోవింద్, హరిచంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై పూర్తి స్థాయిలో అవగాహన అవసరం

మిర్యాలగూడ టౌన్ : గుండెకు సంబంధించిన వ్యాధులతో పాటు సీపీఆర్ చేసే విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని బేగంపేట మేడికేర్ ఆస్పత్రి డాక్టర్ వెంకటేశ్ అన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన రూరల్ మెడికల ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ మండల, టౌన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జానిమియా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆ ఆస్పత్రి జీఎం రవికుమార్, ఉదయ్‌కిరణ్, ఏజీఎం ప్రవీణ్‌కుమార్, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్సూర్, శ్రీనివాస్‌బాబు, గోవర్ధనాచారి, కోటాచారి, రవీందర్, రవి, నరేష్, జక్రయ్య, దుర్గాప్రసాద్, అఫ్జల్, బిష్వాస్, ఇమామ్, వెంకట్రామణ, పాల్గొన్నారు.